ChimataMusic.com

## వస్తాడు నా రాజు ఈరోజు..

**చిత్రం: అల్లూరి సీతారామరాజు (1974)**

**పాడినవారు: P సుశీల**

**గీతరచయిత: C నారాయణరెడ్డి**

**సంగీతం: ఆది నారాయణరావు**

---

**పల్లవి:**

వస్తాడు నారాజు ఈరోజు..

రానెవస్తాడు నెలరాజు ఈరోజు!!

కార్తీక పున్నమి వేళలోన..

కలికి వెన్నెల కెరటాలపైన..

కార్తీక పున్నమి వేళలోన..

కలికి వెన్నెల కెరటాలపైన..

తేలి.. వస్తాడు నారాజు ఈరోజు!!

**చరణం 1:**

వేల తారకల నయనాలతో.. నీలాకాశం తిలకించేను..

వేల తారకల నయనాలతో.. నీలాకాశం తిలకించేను..

అతని చల్లని అడుగుల సవ్వడి.. వీచే గాలి వినిపించేను..

ఆతని పావన పాదధూళికై.. అవని అణువణువు కలవరించేను..

అతని రాకకై అంతరంగమే.. పాలసంద్రమై పరవశించేను!!

పాలసంద్రమై.. పరవశించేను!!

వస్తాడు నారాజు ఈరోజు..

రానెవస్తాడు నెలరాజు ఈరోజు!!

<u>**చరణం 2:**</u>

వెన్నెల లెంతగా విరిసినగాని.. చంద్రుణ్ణి విడిపోలేవు!!

కెరతలెంతగ పొంగినగాని.. కడలిని విడిపోలేవు!!

కలసిన ఆత్మల అనుబంధాలు, ఏ జన్మకు విడిపోలేవులే!!

తనువులు వేరైనా!! దారులు వేరైనా!!

తనువులు వేరైనా!! దారులు వేరైనా!!

ఆ బంధాలే నిలిచేనులే..

ఆ బంధాలే నిలిచేనులే!!

వస్తాడు నారాజు ఈరోజు..

రానెవస్తాడు నెలరాజు ఈరోజు..

కార్తీక పున్నమి వేళలోన..

కలికి వెన్నెల కెరటాలపైన..

వస్తాడు నారాజు ఈరోజు!!